తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : దర్శం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

3 సెప్టెంబర్ 2025

సంపుటి : 14

సంచిక : 3

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

- సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,

ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు -మిగతా 2 లో

## భారత్ ఉండాల్సింది అమెరికాతో.

- పుతిన్, జిన్‌పింగ్‌తో మోదీ భేటీ సిగ్గుచేటు
- ట్రంప్ సలహాదారు



న్యూఢిల్లీ,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవర్రో మరోసారి భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్-రష్యా మధ్య వాణిజ్య సంబంధాలపై తీవ్ర విమర్శలు చేశారు. సాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని మోదీ భేటీ కావడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇద్దరు నియంతలతో మోదీ భేటీ సిగ్గు చేటు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వాషింగ్టన్‌లో -మిగతా 2 లో






## ఉచిత విద్యుత్ అంటేనే వైఎస్



**వైఎస్ బాటలోనే తాను ముందుకు వెళుతున్నా**

**ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే**

- ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి
- వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేపట్టి పూర్తి చేస్తాం
- వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్
- సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత

హైదరాబాద్,

రైతులకు ఉచితవిద్యుత్ అందించాలన్న సంకల్పంతో దానిని అమలు చేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు -మిగతా 2 లో

## తల్లినిల దూషిస్తారని అనుకోలేదు

- రాహుల్ తదితరుల వ్యాఖ్యలపై మోడీ ఆవేదన



న్యూఢిల్లీ,

బీహార్‌లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో కొంతమంది ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. చనిపోయిన తన తల్లిని కాంగ్రెస్-ఆర్జేడీ ఈ విధంగా దూషిస్తారని ఊహించలేదని అన్నారు. ఈ అవమానం తన తల్లికి మాత్రమే కాదు. బీహార్ తల్లులు, కుమార్తెలకు కూడా అవమానమని వ్యాఖ్యానించారు. మంగళవారం బీహార్ రాజ్య జీవిక నిధి సాఖ్ సహకారి సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా చేసిన ప్రసంగంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు. బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ సుమారు 20 లక్షల మంది మహిళలతో -మిగతా 2 లో





## కవితది వారి కుటుంబ సమస్య

- ఆస్తుల పంపకంలో వచ్చిన తగాదాలు
- ఆమె సస్పెన్షన్‌పై మేం స్పందించబోం
- కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదు
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరుల విమర్శలు

హైదరాబాద్,

భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు- గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా -మిగతా 2 లో



## ఎలాంటి చర్యలు తీసుకోవొద్దు

- కాళేశ్వరం నివేదికపై సీబీఐ విచారణకు హైకోర్టు బ్రేక్
- కేసీఆర్, హరీష్ రావులకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టొద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. పీసీ ఘోష్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవొద్దు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 7వ తేదీన ప్రధాన -మిగతా 2 లో

## బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్




**బీఆర్ఎస్ పార్టీ సంచలన నిర్ణయం**

**హరీష్, సంతోష్‌లపై విమర్శలతో పార్టీ సీరియస్**

**అధ్యక్షుడి ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన**

హైదరాబాద్,

బిఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఈ మేరకు భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, టి.రవీందర్‌రావు పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు భారత రాష్ట్ర సమితికి -మిగతా 2 లో

## వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

- సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ
- 5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు




హైదరాబాద్

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్టానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. -మిగతా 2 లో

## అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

- వరుసగా రెండోసారి కంపనలతో భారీ నష్టం
- సుమారు 1400మందికి పైగా మృత్యువాత




కాబూల్,

ఆఫ్ఘనిస్థాన్‌లో మళ్లీ భూకంపం సంభవించింది. దీంతో 1400 మందికి పైగా మరణించినట్లు- యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంప తీవ్రత 5.2 గా నమోదు అయిందని పేర్కొంది. భూకంప కేంద్రాన్ని సైతం గుర్తించినట్లు- తెలిపింది. నంగర్హర్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ నగరానికి ఈశాన్య ప్రాంతంలో 34 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంపం సంభవించిందని వివరించింది. పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలోని -మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

**కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు**



హైదరాబాద్,

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని -మిగతా 2 లో

# భారత్ ఉండాల్సింది అమెరికాతో.

(మొదటి తరువాయి)

జరిగిన మీడియా సమావేశంలో నవ్రో మాట్లాడుతూ.. 'భారత ప్రధాని మోదీ.. పుతిన్, జిన్‌పింగ్‌లతో కలిసి ఉండటం సిగ్గుచేటు. ఆయన ఏమి ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదు. భారత్ కలిసి ఉండాల్సింది అమెరికాతో.. రష్యాతో కాదు' అని వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

# తల్లినిల దూషిస్తారని అనుకోలేదు

(మొదటి తరువాయి)

మాట్లాడారు. ఈ సందర్భంగా కొన్నాళ్ల క్రితం బీహార్‌లో ఆర్జేడీ-కాంగ్రెస్ రాజకీయ కార్యక్రమంలో కొందరు నేతలు తన తల్లి హీరాబెన్‌ను అవమానకరంగా దూషించారని ప్రస్తావించారు. రాజకీయ వేదికలపై చనిపోయిన తన తల్లిని లాగడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

# కవితది వారి కుటుంబ సమస్య

(మొదటి తరువాయి)




ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.అలాగే కవితను కాంగ్రెస్‌లో చేర్చుకునేది లేదని, అవినీతిపరులకు ఇందులో స్థానం లేదన్నారు. ఇదిలావుంటే కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోకి కవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎలాంటి చర్యలు తీసుకోవొద్దు

(మొదటి తరువాయి)

పిటిషన్ విచారణ ఉన్నందున దసరా సెలవుల అనంతరం తదుపరి విచారణ ఉంటుందని హైకోర్టు న్యాయమూర్తి పేర్కొన్నారు. అప్పటి వరకు కమిషన్ ఆధారంగా కేసీఆర్, హరీష్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవొద్దని ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చిన తెలంగాణ హైకోర్టు.

# అఫ్ఘాన్‌లో మరోమారు భూకంపం

(మొదటి తరువాయి)

మారుమూల పర్వత ప్రాంతంలో ఆదివారం అర్ధరాత్రి 6.0 తీవ్రతతో భూకంప సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 800 మందికి పైగా మరణించారు. ఈ భూకంపం ఘటన చోటు- చేసుకున్న కేవలం రెండు రోజులకే మళ్లీ తాజాగా భూకంపం సంభవించింది. అయితే మంగళవారం సంభవించిన భూకంపం అనంతరం వరుసగా ఐదు ప్రకంపనలు సంభవించాయి. దీంతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. అలాగే వేలాది మంది గాయపడ్డారు. ఆస్తి నష్టం సైతం భారీగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్.. ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. అలాంటి ఆ దేశాన్ని 2021లో తాలిబన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఆ దేశానికి అంతర్జాతీయ సహాయం అందడం క్రమంగా తగ్గిపోయింది. అంతేకాకుండా.. ఆ దేశాన్ని ప్రకృతి విపత్తులు సైతం చుట్టు- ముడుతున్నాయి.మంగళవారం సంభవించిన భూకంపంపై తాలిబన్ల ప్రధాన ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ.. కునార్ ప్రావిన్స్ ఒక్క ప్రాంతంలోనే 1,411 మంది మరణించారని తెలిపారు. అలాగే దాదాపు 3 వేలకుపైగా ప్రజలు గాయపడ్డారని వివరించారు. ఇక పొరుగునున్న నంగర్హార్‌లో మృతులతోపాటు- గాయపడిన వారు సంఖ్య భారీగా ఉంటు-oదన్నారు. వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి తరువాయి)

సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

(మొదటి తరువాయి)

వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు-, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆనాడు 'వరి వేసుకుంటే ఉరి' అన్నారు. కానీ మేము 'వరి వేసుకోండి, మేమే కొంటాం' అని చెప్పి బోనస్ కూడా ఇస్తున్నాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవసరమైనంత యూరియాను కేటాయించలేదని ఆరోపించిన రేవంత్ రెడ్డి, దీనికి ప్రత్యామ్నాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను ప్రోత్సహించాలి. దీనిపై మంత్రులు శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క దృష్టి సారించి, ప్రభుత్వ పరంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, నేను ఇప్పుడు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గురించి మాట్లాడను. కానీ వైఎస్సార్ కలలుగన్న తుమ్మిడిహట్టి ప్రాజెక్టును ఆయన ఆలోచన ప్రకారమే నిర్మించి తీరుతాం. దాన్ని గత పాలకులు మార్చారు, మేము దాన్ని సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# సవాళ్లు ఎదురైనా.. భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

(మొదటి తరువాయి)

ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరించిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగిందనడానికి ఇదే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ- పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదన్నారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో మోదీ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రతి పరికరంలో ఇండియన్ మేడ్ చిప్ ఉండాలనేది తమ కల అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో తొలి 'మేకిన్-ఇండియా' మైక్రో ప్రాసెసర్ చిప్‌లను ప్రధాని మోదీకి ఆయన అందించారు. భారత్ తయారుచేసిన విక్రమ్ 32-బిట్ ప్రాసెసర్‌తోపాటు- 4 -టెస్ట్ చిప్స్‌ను అందించారు. ఈ తొలి మైక్రో ప్రాసెసర్ చిప్‌ను ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ అభివృద్ధి చేసిందన్నారు. వాహక నౌకల్లో కఠిన వాతావరణ పరిస్థితుల్లోనూ పనిచేసేలా దీనిని రూపొందించినట్లు- తెలిపారు. సెమీ కండక్టర్ ఎకోసిస్టమ్ పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. కొన్నేళ్ల క్రితం ప్రధాని దూరదృష్టితో ఆలోచించి.. దీనిని ప్రారంభించినట్లు- తెలిపారు. దీంతో కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో ప్రపంచదేశాలు భారతదేశం వైపు నమ్మకంగా చూస్తున్నాయన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్

(మొదటి తరువాయి)

నష్టం కలిగించేలా ఉన్నాయి. అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని భారత రాష్ట్ర సమితి పేర్కొంది. కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీగా ఉన్నారు. కొంతకాలంగా భారత రాష్ట్ర సమితితో విభేదిస్తున్న కవిత.. ఎక్కువగా తెలంగాణ జాగృతి తరఫున నిర్వహించే కార్యక్రమాలకే పరిమితమయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని.. తనపై కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని ఇటీవల ఆరోపించారు. గతంలో పరోక్ష విమర్శలు చేసిన కవిత.. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎం? లేకపోతే ఎం? అని కవిత వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ విధానంతో ఆమె విభేదించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కవితను పార్టీ సస్పెండ్ చేసింది. ఇకపోతే కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేయిస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోందంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆమె వ్యాఖ్యలపై కెసిఆర్ చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె సొంత కుంపటి పెట్టుకోవడం ఖాయమని తెలుస్తోంది. ఇకపోతే నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటానని కూడా వ్యాఖ్యానించడంతో ఆమె అన్నింటికీ సిద్ధమయ్యారని తెలుస్తోంది.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

(మొదటి తరువాయి)

ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్టాన్రికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు- వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# మహబూబాబాద్ లో అందుబాటులోకి మరిన్ని వైద్య సేవలు








-మెడికల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ,పొంగులేటి వేం నరేందర్ రెడ్డి



**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 02,తరంగాలు:** మహబూబాబాద్ పట్టణంలోని మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,రెవెన్యూ,హౌసింగ్ - సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీరాజ్,దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళినాయక్,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్,నర్సింగ్ కాలేజ్,50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలికలు, బాలులు, హాస్టల్ ప్రారంభించి, మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి,స్వాతి, ప్రకాష్ పాండే, మైదేహి వర్మ, అనీషా, యతేశం, తదితర వైద్య విద్యార్థిని,విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు అడిగితెలుసుకున్నారు.ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు (16) ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని అన్నారు.రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. నర్సింగ్ కాలేజీల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ఇతర దేశాల భాషలపై నైపుణ్యత కల్పించడం కోసం వినూత్న కార్యక్రమం చేపడుతుందన్నారు. తద్వారా ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు,ఎన్సిడి నీ నియంత్రించాలని అందుకు వైద్యశాఖ కృషి చేయాలన్నారు, అవయవాల మార్పిడి ద్వారా ఈస్టర్న్ తెలంగాణ హబ్ గా మారాలని సూచించారు. వైద్య రంగంలో నూతన టెక్నాలజీ వినియోగించి ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యంకు కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు విద్యాసంస్థలు అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమంపై ముందుకు సాగుతుందని, జిల్లాకు (18) టన్నుల యూరియా రావడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి మరింత యూరియా కోటాను సాధించడం కోసం మంత్రివర్గం ఢిల్లీకి వెళ్లనుందని ఆయన చెప్పారు, వైద్య ఆరోగ్య శాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి అవసరం ఉన్న మౌలిక వసతులను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్రఅటవీ,దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వైద్యశాఖ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరారు.ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన ప్రాంతం కాబట్టి పూర్తిస్థాయిలో అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే వైద్య,నర్సింగ్ కళాశాలు నిర్మించి మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరును ఆపరేట్ చేయాలని, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జేఎన్టీయూ, జూనియర్ కాలేజీలు, పాఠశాలలు, స్టేడియం, మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముఖ్యమంత్రి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అభివృద్ధికి వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ, అటవీ దేవదాయ శాఖ మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఎంఈ డాక్టర్ కె. నరేంద్ర కుమార్, ఎన్ఎంసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విమల తమస్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.రవి రాథోడ్, డిస్టిక్ కో ఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్. చింత రమేష్, తదితరులు పాల్గొన్నారు.


## మానుకోట లో శ్రీ రామక్రిష్ణ నూతన జనరల్ హాస్పిటల్ ప్రారంభం





**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్.02, తరంగాలు:** డాక్టర్ సంపత్,సేవాలాల్ సేన మహబూబాబాద్ మండల అధ్యక్షులు డాక్టర్ బోడ రమేష్ నాయక్ శ్రీ రామకృష్ణ జనరల్ హాస్పిటల్ మహబూబాద్ పట్టణ కేంద్రం తోరూర్ బస్టాండ్ పండరినాథ్ కాంప్లెక్స్ లో మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రారంభించిన రిటైర్డ్ ఫారెస్ట్ జిల్లా అధికారి కర్ణావత్ వెంకన్న, ధార వెంకటేశ్వరరావు,మూల గుండ్ల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో వైద్యరంగం ఉండే విధంగా అతి తక్కువ ధరలకు కార్పొరేటు వైద్యం అందించడం కోసమే హాస్పిటల్ పెట్టడం జరిగింది.నేడు వైద్య ఖర్చులు కార్పొరేటర్ హాస్పిటల్లో లక్షల్లో ఉన్నాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రైవేట్ హాస్పిటల్ లో కూడా అతి తక్కువ ఖర్చుతో వైద్య చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ నాయకులు ధరావత్ మోతిలాల్ నాయక్ ,జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ ,సేవాలాల్ మహిళా సేన రాష్ట్ర. ఉపాధ్యక్షురాలు బానోతు వనిత బాబు,,తోట మల్లయ్య,జిల్లా కార్యదర్శి బానోతు నరేందర్ నాయక్ గారు,సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి బోడ సుమన్ నాయక్ , కెలోత్ మల్సూర్ నాయక్ పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో లక్ష్మీ గణపతి హోమం



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 0 2,తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో శ్రీ ధాత్రి రైతు సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణనాధునికి ప్రీతికరమైన 101 రకాల పిండి వంటకాలు స్వామివారికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. మంగళవారం లక్ష్మీ గణపతి హోమం గుగ్గిళ్ళ అరవింద ఆచార్యుల ఆధ్వర్యంలో 18 మంది జంటలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. హోమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి లక్ష్మీ దంపతులు, సామ ప్రభాకర్ సృజన , కళ్లెం.శ్రీనివాస్ మమత, లింగాల నేతాజీ స్పందన,కొడారి .నాగేంద్రబాబు అనిత, కాసు సతీష్ సుమలత, కుడారి.సాయికిరణ్ ,ప్రవల్లిక, సంఘ రమేష్ రక్షిత, మడుపు శ్రీనివాస్ ,రాని, సామ శ్రీనివాస రజిత, పెండెం రాజవీరు నిర్మల, కొడారి సుధాకర్ హైమ, మండల భాస్కర్ జ్యోతి, షేకిడి రమేష్ రజిని, లింగాల యాకన్న స్రవంతి, శే కిడి వెంకన్న పద్మ, కుసుమ సంతోష్ రాధిక, ఎర్రం శెట్టి మల్లేష్ రమ దంపతులు పాల్గొన్నారు.

# 5న జరిగే టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి

**నగర మహాసభలకు మంత్రి తుమ్మల రాక జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రండి టియు డబ్ల్యు జే,టీజే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు**







**ఖమ్మం జిల్లా బ్యూరో/ సెప్టెంబర్ 02(తరంగాలు) ఖమ్మం :** ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని,ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని టి యు డబ్ల్యు జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ,ప్రెస్ క్లబ్ కమిటీ,ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని,ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రి డేషన్లు ఇవ్వాలని,అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని,యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈనెల 5 న ఐ ఎం ఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి,మందుల ఉపేందర్,వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ, చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్,నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, బొల్లేపోగు అప్పారావు,ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ,గోవింద్,పులి శ్రీను,నల్లమోతు శ్రీనివాస్, వెంకటరెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రోజా,పెంటి వెంకటేశ్వర్లు, కుమార్,ఉపేందర్,ఎస్ డి యాదగిరి, శ్రీధర్,నున్న నాగేశ్వరరావు,రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

**తెలంగాణా రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దంపతులు,కమీషన్ సభ్యులు**





**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 02,తరంగాలు :** కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణా రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దంపతులు,కమీషన్ సభ్యులు సందర్శించుకునట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి,సహాయ కమీషనర్ రామల సునీత తెలిపారు.ఆలయానికి విచ్చేసిన చైర్మన్ మరియు సభ్యులకు ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ సవన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పర్యవేక్షకులు కాంతికుమార్, సిబ్బంది, తదితరులున్నారు.

# కిరీటం లేని మహారాజు చింతపల్లి వెంకటయ్య గౌడ్

## కలకొండ గ్రామ అభివృద్ధి కోసం కోటికి పైగా సొంత ఖర్చులతో అభివృద్ధి పనులు చేస్తున్న చింతపల్లి వెంకటయ్య గౌడ్












**కల్వకుర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 02,తరంగాలు:** మాడుగుల మండలం కలకొండ గ్రామం అతను రాజకీయ నాయకుడు కాదు.అణగారిన వర్గం నుండి వచ్చిన సాధారణ వ్యక్తి.రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం,గ్రామం కోసం- గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడు.అతనే కల్వకుర్తి నియోజకవర్గ మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్.ఆయన ప్రధానంగా మన ఊరు- మన అభివృద్ధి అనే నినాదంతో ముందుకుసాగుతున్నాడు. వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం డబ్బుకు వెనకాడకుండా తన సొంత నిధులతో గ్రామ అభివృద్ధినిచేస్తున్నానని తనను చూసి తనతోపాటు గ్రామ నాయకులు,పెద్దలు,యువకులు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని మహాత్మా గాంధీ చెప్పిన మాటలు గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఆదర్శంగా తీసుకొని కలకొండ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని తన కూతురు జనని జ్ఞాపకారంగా జనని ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో నిరుపయోగంగా ఉన్నటువంటి మూత్రశాలలను గత పాలకులు మూత్రశాలలను నిర్మించమని పాఠశాల యాజమాన్యం కోరగా వారు స్పందించకపోవడంతో తనవంతుగా నాలుగు మూత్రశాలలను నిర్మించడం జరిగిందని అలాగే పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్యాడ్ లు,పెన్నులు అందించడం జరిగింది.అదేవిధంగా జనని స్మార్థకార్థముగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించాము.టోర్నమెం4టులో గెలుపొందిన మొదటి జట్టుకు ప్రథమ బహుమతిగా రూ. 21,వేలు,ద్వితీయ బహుమతిగా రూ. 16,వేలు అందించడం జరిగింది.తమ గ్రామంలో గత 15 సంవత్సరాలుగా గొడవలకు అశాంతికి నిలయముగా ఉండేది.శాంతి భద్రతలను పరిరక్షించేందుకు మాడుగుల పోలీసు వారు తనను సంప్రదించగా తనవంతుగా కలకొండ గ్రామంలో 24 సీ.సీ. కెమెరాలను శాంతి భద్రతల కోసం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నటువంటి కలకొండ - శనగలగుట్ట 3 కిలోమీటర్లు ఉన్నటువంటి ఈ రోడ్డును మట్టి పోసి చెదును చేయడం జరిగిందని.కలకొండ - మాడుగుల రోడ్డు 7 కిలోమీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను తన సొంత నిధులతో జెసిబి లు పెట్టి తొలగించడం జరిగిందని.గ్రామాల్లో గ్రామాల పేర్లతో ఉండేటటువంటి గ్రామాల పేర్లతో సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామంలో మరణించిన లేదా ప్రమాదం సంభవించి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలకునేనున్నానంటూ తనవంతుగా ప్రతి కుటుంబానికి ఇప్పటికి వరకు 5,000చొప్పున దాదాపు 50



నుండి 60 కుటుంబాలకు ఆర్థికసాయం అందజేయడం జరిగిందనినిరంతరం గ్రామం కోసం,గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని అందుకు గాను తనకు 2,40,000 లతో జనని ఫౌండేషన్ పేరుతో తను పుట్టిన గడ్డకు,గ్రామం మీద ఉన్న ప్రేమతో ఏదో ఒకటి చేయాలని గ్రామ అభివృద్ధి చేయాలని దృఢ నిశ్చయంతో ముందుకువెళ్తున్నాను.రాబోయే కాలంలో గ్రామ ప్రజలు తనను దీవించాలని,అవకాశం వస్తే ఎంపీటీసీగా లేదా సర్పంచ్ గా పోటీ చేయడం జరుగుతుందని కలకొండ గ్రామ అభివృద్ధి మరింత వేగంగా చేయడానికి పాటుపడతానని గ్రామ అభివృద్ధి కోసం ఏమి చేయడానికైనా వెనుకాడనని ప్రాణం ఉన్నంతవరకు తమ సేవలు పదవులు ఉన్నా లేకున్నా కొనసాగుతాయని ఆయన అన్నారు.

# వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకే బీజేపీ ప్రభుత్వం కుట్ర

### జఫర్గడ్ వర్ధన్నపేట రహదారిపై రెండున్నర గంటల పాటు రాస్తారోకో


### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 2,(తరంగాలు):** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయడం కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం యూరియా పూర్తిస్థాయిలో ఇవ్వకుండా కుట్ర పన్నుతున్నదని, జఫర్గడ్ వర్ధన్నపేట ప్రధాన రహదారిపై రెండున్నర గంటలపాటు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. జనగామ జిల్లా వ్యాప్తంగా యూరియా కొరతపై రైతుల ఆందోళన - అదునుకు అందకపోతే దిగుబడి తగ్గి రైతులు దివాలా తీసి ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు.మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ సహకార సంఘం ఎదుట జఫర్గడ్ వర్ధన్నపేట ప్రధాన రహదారిపై రైతులందరితో కలిసి పెద్ద ఎత్తున రెండున్నర గంటలపాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మండలాధికారి హామీ మేరకు నిరసన విరమించడం జరిగింది. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఖరీఫ్ సీజన్ కోసం మొత్తం 9.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించినప్పటికీ, ఇప్పటి వరకు అందింది కేవలం 5.62 ఎల్ ఎం టి మాత్రమే. దీంతో రాష్ట్రానికి ఇంకా 2.68 ఎల్ ఎం టి లోటు ఉంది. రాష్ట్రానికి వాస్తవ అవసరం 10.48 ఎల్ ఎం టి యూరియా కాగా, కేటాయింపు కూడా తక్కువే. అందులో కూడా సరఫరా పూర్తిగా జరగకపోవడంతో రైతులు బ్లాక్ మార్కెట్‌కు బలవుతున్నారు. మార్కెట్లో ప్రభుత్వ రేటు రూ.266 ఉన్న యూరియా బస్తా, బ్లాక్ మార్కెట్‌లో రూ.300%-%రూ.400కి అమ్ముతున్నారని జనగామ జిల్లాకు ఖరీఫ్ సీజన్‌లో రావలసిన యూరియా 80,000 ఎం టి కాగా, ఇప్పటి వరకు అందింది కేవలం 6000 ఎం టి మాత్రమే. దీంతో జిల్లాలో 2000 ఎం టి లోటు ఉంది. అదేవిధంగా వ్యవసాయ సీజన్ ప్రారంభంలో వర్షాలు పూర్తిస్థాయిలో కురకపోవడం వలన ఆరుతడి పంటలు మొక్కజొన్న ,పల్లి, ఇతర ప్రత్యామ్నాయ పంటలు వేయడం జరిగిందని అట్టి పంటలకు యూరియా అత్యంత కీలకమైనదని అన్నారు.రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వమే సమస్యను వెలుగులోకి తెచ్చిన రైతులను పోలీసులు ద్వారా యూరియా సరఫరా చేయించడం దుర్మార్గమైన చర్య.అన్నారు అదేవిధంగా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని తక్షణమే ప్రారంభించి నిర్వహణకు నిధులు కేటాయించి రాష్ట్ర రైతాంగానికి ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య వడ్లకొండ రాజు, అన్నపు ప్రభాకర్, నాగయ్య,సింహాద్రి, వడ్లకొండ సుధాకర్, ఎండి భాష,అంకుస్,జల్లెల్ల శ్రీను, కాటా సుధాకర్, మండలంలోని మెరుగు త్రిశుల్, సిరికొండ అక్షయ్, సుమారు 500 మంది రైతులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సేవలు మరువలేనివి

### కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమా రాజశేఖర్



**తొర్రూరు,సెప్టెంబర్ 02,తరంగాలు:** ప్రజల సంక్షేమం, సమాజ అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు పనిచేసిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమా రాజశేఖర్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ ముఖ్యమంత్రి కాగానే రైతులకు ఉచిత విద్యుత్ అందించేందుకు తొలి సంతకం చేశాడని, రైతుల సంక్షేమం కోసం కృషి చేశాడని, ఫీజు రియంబర్స్ మెంట్,108, జలయజ్ఞం వంటి అనేక సంక్షేమ పథకాలుఅమలు చేశాడని,రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనిది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, గుండాల నర్సయ్య,కొమరయ్య, గంజి దేవేందర్ రెడ్డి,కల్లూరి కుషాల్, బాలకృష్ణ,వెలుగు మహేశ్వరి, జలీల్, చిదిరాల రవి, వెంకన్న నాయక్, జాటోత్ సురేష్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో నూతన అధ్యక్షులు ఎన్నిక

**-ముఖ్య అతిధిగా మండల అధ్యక్షుడు సిద్దన రమేష్..**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 2 (తరంగాలు)**
మండలంలోని పలు గ్రామాల్లో నూతన కమిటీ ని ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు...చెన్నారావుపేట మండలం గొల్లబామ తండా సూర్య పేట తండా గొల్ల పెల్లి గ్రామాల్లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం గోల్లభామ తండా సూర్యాపేట తండా గొల్ల పెల్లి గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు ...ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గొల్ల భామ తండా అధ్యక్షుడి గా బాణోత్ బాలు నాయక్ సూర్యాపేట తండా అధ్యక్షుడి గా దారవత్ భద్రు గొల్లపెల్లి గ్రామ అధ్యక్షుడీగా ఈరగని అశోక్ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.....ఈ సందర్భంగా ఆయా గ్రామాల అధ్యక్షులు మాట్లాడుతూ







గ్రామ కాంగ్రెస్ నాయకులు మా పై నమ్మకంతో అధ్యక్షులు గా అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ మండల కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్ చెవ్వ వెంకన్న సొసైటీ డైరెక్టర్ చీర అశోక్ మాజీ ఎంపీటీసీ రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్ మాజీ సర్పంచ్ లు కిషన్ నాయక్ స్వామి నాయక్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మాజీ ఎంపీటీసీ భద్రు నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్ మాజీ అధ్యక్షులు బాలు నాయక్ సతీష్ దారవత్ రాములు రాంచందర్ అమ్మి రఘు నాయక్ జోరు వీరయ్య గౌడ్ మెంతుల రమేష్ కుండే కుమారస్వామి కంది నారాయణ రెడ్డి తోట రాము బాబు బట్ట మేకల అశోక్ సూరయ్య సూఖ్య మురళి యువజన కాంగ్రెస్ నాయకుడు వనపర్తి శోభన్ తదితరులు పాల్గొన్నారు..

# జననేత రాజశేఖరుడికి ఘన నివాళులు

**చెన్నారావుపేట సెప్టెంబర్ 2 (తరంగాలు)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనహృదయ నేత పేద ప్రజల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి వర్యులు డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత నేత అనికొనియాడారు. ఆయన పాలన రామరాజ్యం తలపించెనని పేదల కోసం చివరి శ్వాస వరకు పరితపించిన నాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమమే ప్రధాన ఎజెండాగా కార్యకర్తలే సైనికులుగా కాంగ్రెస్ పార్టీయే ప్రాణంగా పని చేసిన గొప్ప నాయకుడు వైఎస్ అని సంక్షేమ పథకాల రారాజు అలుపెరుగని నేత పథకాల నిర్మాత ప్రజా సంక్షేమమే శ్వాసగా పాలన సాగించారని ఆ మహానేత వైయస్ఆర్ ప్రజల గుండెల్లో చెదిరిపోని చిరునవ్వు ఆయన సొంతమని, పరిపాలనలో ఆయనది ఒక నవశకం ఒక ప్రయాణం మిగిల్చింది మాకు తీరని శోకమని ఉమ్మడి రాష్ట్రంలో మేటి నేత ప్రజాబంధావుడు మరుపురాని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ



మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి,వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్,మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్, మండల కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చీర అశోక్,మాజీ ఎంపీటీసీ రమ బాయ్, మైబు సింగ్ రాథోడ్, మాజీ సర్పంచ్ స్వామి నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమ నాయక్, దారవత్ రాములు, జోరు వీరయ్య గౌడ్, మెంతుల రమేష్, కుండే కుమారస్వామి, కంది నారాయణ రెడ్డి, తోట రాము, బాబు,సూరయ్య, సూఖ్య, మురళి,యువజన కాంగ్రెస్ నాయకుడు వనపర్తి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ,సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ లో దిట్ట

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**


**హైదరాబాద్, సెప్టెంబర్ 02,తరంగాలు :**
రేవంత్ రెడ్డి రాష్ట్ర పాలనా పగ్గాలు చేపట్టిన 21నెలల నుంచి కేవలం డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పోరాటాలు చేస్తున్న ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పట్ల బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కక్ష కట్టినట్లుగా వ్యవహరిస్తున్నాయని వ్యాఖ్యానించారు .రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అబద్ధపు, తప్పుడు ప్రచారాన్ని మొదలుపెట్టి,ఘోస్ కమిషన్ వేసి, సీబీఐ విచారణకు సిఫార్సు చేయడమంతా కూడా డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమేనని స్పష్టం చేశారు.అమెరికా పర్యటనలో ఉన్న ఎంపీ రవిచంద్ర వాషింగ్టన్ డీసీలో ఒక మీడియా సంస్థకిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ నాయకుల పట్ల కాంగ్రెస్, బీజేపీలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్, బీజేపీలు కూడబల్కొని బీఆర్ఎస్ ను తెలంగాణ ప్రజలకు దూరం చేయాలని కుట్ర చేస్తున్నాయన్నారు.బీజేపీ నేతలు కాంగ్రెస్ వాళ్లను ఏమనరు,కాంగ్రెస్ నాయకులు బీజేపీ వాళ్ల గురించి ఏం మాట్లాడరు,ఆ రెండు పార్టీల నాయకులు బీఆర్ఎస్ ప్రముఖులను టార్గెట్ చేసి అబద్ధాలు ప్రచారం చేయడమే తమ పనిగా పెట్టుకున్నారని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి 80వేల కోట్లు వెచ్చిస్తే,లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు,అప్పు 2 లక్షల 77 వేల కోట్లు మాత్రమేనని "కాగ్"పేర్కొన్నప్పటికీ,7 లక్షల కోట్లు అని కాంగ్రెస్,



బీజేపీల నాయకులు దుష్ప్రచారం చేస్తుండడం శోచనీయమన్నారు.ఫార్ములా ఈ-కార్ రేసులో, గొర్రెల కొనుగోళ్లలో కుంభకోణాలు చోటు చేసుకున్నట్లు,టెలిఫోన్ ట్యాపింగ్స్ జరిగినట్లు ఆ రెండు జాతీయ పార్టీల నాయకులు అబద్ధపు ప్రచారానికి ఒడిగట్టారని ఎంపీ వద్దిరాజు అన్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కార్,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఈ పరిస్థితుల్లో తిరిగి ప్రజలు బీఆర్ఎస్, రాష్ట్రాన్ని సాధించి తన పదేళ్లలో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన కేసీఆర్ వైపు చూస్తుండడంతో కాంగ్రెస్, బీజేపీ నేతలు దిక్కుతోచక "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42శాతం రిజర్వేషన్స్ ఇచ్చే విషయంలో కాంగ్రెస్ పాలకులకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీల ఓట్లు దండుకునేందుకు హామీనిచ్చి ఆర్డినెన్సు, బిల్లు,జీవోల పేరుతో రేవంత్ రెడ్డి మభ్యపెడుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్స్ అమలు జరగాలంటే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చాలనే విషయం తెలిసి కూడా కాంగ్రెస్ నేతలు మాయమాటలతో మోసగించారని ఎంపీ వద్దిరాజు ఆవేదన చెందారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో అన్ని విధాలా బీసీలకు సముచిత గౌరవం దక్కిందని, తెలంగాణ తొలి శాసనసభ సమావేశాల సందర్భంగా 2014 జూన్ 14వతేదీన బీసీలు,మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.బీసీల సంక్షేమం, అభ్యున్నతి పట్ల బీఆర్ఎస్ నిబద్ధత కలిగి ఉన్నదని,బీసీ బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చినప్పుడు తమ అధినేత కేసీఆర్ మార్గదర్శనంలో రాజ్యసభలోని నలుగురు సభ్యులం సంపూర్ణ మద్దతునిస్తామని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు.ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా, అర్థంపర్థం లేని విమర్శలు చేస్తూ ప్రధాన ప్రతిపక్షాన్ని ఇబ్బందులు పాల్జేయాలని చూస్తే ప్రజలు సహించరని, బీఆర్ఎస్ కు తిరిగి పట్టం కట్టడం తథ్యమని ఎంపీ వద్దిరాజు సుస్పష్టం చేశారు.

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సింగపురం ఇమ్మానీయేల్ రాజ్**





**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 2, (తరంగాలు):**
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా తనయుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యల గ్రామంలో సహారా స్టార్ మేకర్స్ యూత్ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజల్లో పాల్గొనీ,అనంతరం గణపతి ఉత్సవాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామ ప్రజలతో, యువకులతో కలిసి గణపయ్య ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వద్లూరి మౌనిక ,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కొర్నెల్ ,నియోజకవర్గ సోషల్ మీడియా కోర్సినెటర్ రడపాక రాజ్ కుమార్ ,మండల ఎంపీటీసీల మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ , మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్న ,మండల ప్రధాన కార్యదర్శి నారాగోని పద్మగారు,ధర్మసాగర్ మండల కో ఆర్డినేటర్ భిక్షపతి ,చీల్పూరు దేవస్థానం మాజీ డైరెక్టర్ వికాస్ రెడ్డి ,నాయకులు తాటికొండ సంపత్,సరిత,సుమలత, యువ నాయకులుప్రతిష్,ప్రశాంత్,సురేష్,కిషోర్,ప్రణయ్,వినయ్,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం సింగపురం ఇమ్మానియ్యేల్ రాజ్





**జఫర్గడ్ ప్రతినిధి సెప్టెంబర్ 2 (తరంగాలు):**
మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానీయేల్ రాజ్ అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలం పెద్దాపేంద్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దొంత పద్మ,గంటే కొమురయ్య,బత్తిని బలా లక్ష్మి,మృతుల కుటుంబాలను పరమర్శించి, ఓదార్చారు. అధైర్య పడొద్దనీ అన్నివిధాలా అండగా ఉంటమన్నారు. అనంతరం మృతుల చిత్రపతాలకు నివాళులర్పించారు.పెద్దపేండ్యాల గ్రామ మాజీ అధ్యక్షులు నేరెళ్ళ రవి గారు గత కొద్ది రోజులుగా అనారోగ్యంగా ఉన్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వద్లూరి మౌనిక ,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కొర్నెల్ ,నియోజకవర్గ సోషల్ మీడియా కోర్సినెటర్ రడపాక రాజ్ కుమార్ ,ధర్మసాగర్ మండల కో ఆర్డినేటర్ భిక్షపతి ,చీల్పూరు దేవస్థానం మాజీ డైరెక్టర్ వికాస్ రెడ్డి ,మండల ఎంపీటీసీల మాజీ అధ్యక్షులు సింగపురం దయాకర్ , మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోష్న ,మండల ప్రధాన కార్యదర్శి నారాగోని పద్మగారు,నాయకులు తాటికొండ సంపత్,సరిత,సుమలత, యువ నాయకులు ప్రతిష్,ప్రశాంత్, సురేష్,కిషోర్, ప్రణయ్,వినయ్,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దక్షిణామూర్తి స్వామి రథోత్సవం



**ఆస్పరి,సెప్టెంబర్ 2 (తరంగాలు):**
మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ దక్షిణామూర్తి స్వామి ఆరాధన ఉత్సవాలు రథోత్సవం వైభవంగా జరిగాయి. ఉదయం ప్రభాత సేవ, గంగా పూజ, సద్గురు దక్షిణామూర్తి పంచామృతాభిషేకం, శ్రీ గాయత్రి మాత మహాయజ్ఞం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం దక్షిణామూర్తి స్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# పీరియ నాయక్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాదావత్ పవన్ కళ్యాణ్**



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్ 02, తరంగాలు:** సబ్ స్టేషన్ తండ వాస్తవ్యులు బానోత్ పీరియా నాయక్ గ్రామ పంపు ఆపరేటర్ గా గత కొన్ని సంవత్సరాలు పని చేశారు కావున మాజీ సర్పంచ్ కి"శే"గుగులోతు వెంకన్న కుటుంబ సమక్షంలో మంగళవారం పెద్దకర్మ సందర్భముగా మానుకోట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ పీరియ నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మానవత్వంతో ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి నగదుగా 6000 /- రూపాయలు అందజేయడం జరిగింది బానోత్ పిరియా నాయక్ భార్య బానోత్ బిచ్చాలి మరియు తన కుమారుడు బానోతు సురేందర్ కూతురు సంగీత కు ఎల్లప్పుడు మీ కుటుంబానికి అండగా ఉంటానని ప్రభుత్వం ద్వారా లబ్ది చేకూర్చే పథకాలు ఏమైనా ఉంటే నా వంతు సహాయంగా తప్పకుండా మీ కుటుంబానికి అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గుగులోత్ శివుడు గూగులోత్ సుక్యనాయక్ గుగులోతు నరేష్ (బోయ) గుగులోతు విజయ్ నాయక్ గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**బాధిత కుటుంబానికి రూ.2లక్షల 50 వేల ఎల్ఓసీ కాపీనీ అందజేసిన ఎమ్మెల్యే**

**ఆపధకాలంలో మరోసారి అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపిన బస్కురి కళ్యాణి కుటుంబ సభ్యులు..**



**హైదరాబాద్, సెప్టెంబర్ 02,తరంగాలు:** బాధిత కుటుంబానికి రూ.2లక్షల 50 వేల ఎల్ఓసీ కాపీనీ అందజేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అండగా నిలిచారు. హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బస్కురి కళ్యాణి న్యూరో సమస్యతో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ.2,00,000 (రెండు లక్షల రూపాయలు) ఇటీవల కేటాయించారు. మంగళవారం మరొక 2, లక్షల 50 వేల రూపాయల విలువ గల ఎల్ఓసి కాపీ నీ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు, కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం ఆమె భర్త బస్కురి రాజేందర్ కు అందజేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు.నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు బస్కురి కళ్యాణి ఎమ్మెల్యే నాగరాజు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు పోలపల్లి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి





**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కుడా చైర్మన్, బల్దియా కమిషనర్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్**





**వరంగల్ ప్రతినిధి, 2 సెప్టెంబర్, తరంగాలు:** జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ పురోగతి, గుండు చెరువు, ఖిలా వరంగల్, నిర్వాసితులకు పరిహారం, చెల్లింపు, పర్యాటక ప్రదేశంగా ఉరుసుగుట్ట అభివృద్ధి,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో గ్రీనరీ,చెరువులకు ఎఫ్టిఎల్ ల ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి సమర్ధ నిర్వహణకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డితో కలిసి గతంలో పలుమార్లు సందర్శించి ఏకవీరదేవి దేవాలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుటకు చేయాల్సిన పనులపై అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు.ఏకవీర దేవి దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ పూర్తయిందని, ప్రధాన ద్వారం, రహదారి ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలుపగా ఇంకను మిగిలి ఉన్న విద్యుత్, మంచినీటి, సూచిక బోర్డులు, గ్రామంలోని విగ్రహాలను సేకరించడం వంటి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రపంచ పర్యాటక దినోత్సవం అయినా సెప్టెంబర్ 27 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, ఎస్ ఇ ఎన్పిడిసిఎల్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఉర్స్ గుట్ట వద్దగల రంగ సముద్రం చెరువును పరిశీలించి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయుటకు తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా అధికారులను ఆదేశించారు.నగర ప్రజలు సాయంత్రం వేళల్లో సేద తీర్చుటకు గాను రంగసముద్రం చెరువు నకు రోడ్డు వెంబడి ఆసుకొని రోడ్డువైపు వాకింగ్ ట్రాక్, సీటింగ్, తదితర ఏర్పాటు చేస్తూ రంగసముద్రం చెరువు నుండి రంగాలీల మైదానం వరకు అనుసంధానం చేస్తూ రంగాలీల మైదానంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనేత వైఎస్ఆర్

**ఏంఏసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి**




**పరకాల టౌన్, సెప్టెంబర్ 02,తరంగాలు :** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనేత వైఎస్ఆర్ అని ఏంఏసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు.దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల మండలం అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాజశేఖర్ రెడ్డి మరణించినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారు.ఆనాడు పాదయాత్ర చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని వారు తెలిపారు.వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని వారు పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా లక్షలాది మంది కి ఊపిరి పోసిన మహానుబావుడని కొనియాడారు. జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత కరెంటు,పేద విద్యార్థుల కోసం పీజు రీయింబర్స్ మెంట్, 108, 104 ఆరోగ్యశ్రీ పెన్షన్స్ 2 రూపాయలకే కిలో బియ్యం లాంటి పథకాలు అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి దే అన్నారు.అంతే కాక రైతులకు రుణమాఫీ చేసి వారి కళ్ళలో ఆనందం నింపిన రాజశేఖర్ రెడ్డిని ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని వారు చెప్పారు.ఆయన చూపిన బాటలోనే అందరం నడవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గొనాద్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, ఏంఏసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, మాజీ ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ లక్కం వసంత,కాంగ్రెస్ నాయకులు దావు పరమేశ్వర్, బొచ్చు మోహన్, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ ,బొచ్చు జెమిని, మడికొండ సంపత్, మడికొండ చెంగల్ రావు, బొచ్చు బాబు, దుప్పటి సదయ్య,,బొచ్చు రవి, బొచ్చు మహేందర్,ఎండి హాజీ,బొచ్చు శ్రీధర్ , బొచ్చు కొమురయ్య, ఏకు రవికుమార్ ,ఏకు సుధీర్ బాబు కొయ్యాడ రాజేష్, గోవింద సురేష్, రాజిరెడ్డి, బొచ్చు సంపత్, ఒంట్టేరు సదానందం, జూపాక కిషన్, మంద సురేష్ ,బొచ్చు దశకోటి, ఎండి రఫీక్ బొచ్చు ముచర్ల సంపత్, బొచ్చు కరుణాకర్ ,పెద్ద ఎత్తున వైఎస్ఆర్ అభిమానులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ నగరం యాకుబ్ పురా ప్రభుత్వ తెలంగాణ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర ఎస్టీ గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్**







**వరంగల్ ప్రతినిధి, 2 సెప్టెంబర్, తరంగాలు:** వసతి గృహ నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిర్వాహకులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం వరంగల్ పట్టణం చింతల్ యఖుబ్ పురాలో గల ప్రభుత్వ తెలంగాణ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర ఎస్టీ గురుకులాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థుల హాజరు తో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు.తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు.టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను, స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మెనూ ప్రకారం రాత్రి భోజనం తయారు చేయకపోవడం, భవనంలో అంతర్గత లైటింగ్ లేకపోవడం, గ్రౌండ్ లో వరదనీరు నిల్వ ఉండడం పై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విధుల పట్ల నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ఏ విషయమైనా వెంటనే పై అధికారులకు, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని అన్నారు.వెంటనే వసతి గృహంలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పెట్టెలో వేయాలని విద్యార్థులకు సూచించారు. బంకర్ బెడ్లను పరిశీలించి, మరిన్ని ఏర్పాటు చేయాలన్నారు.భవనాన్ని పెయింటింగ్, ఓపెన్ డ్రైన్స్ లకు కవరింగ్ కు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల యోగక్షేమాలు, వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకుని10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ లో విద్యార్థుల ఫిసిక్స్, బయాలజీ సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి విద్యార్థులను అభినందించారు. విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు.గ్రౌండ్ ను వెంటనే చదును చేయడంతో పాటు విద్యార్థుల కొరకు వాలి బాల్, బ్యాడ్మింటన్ నెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఓపెన్ డార్మెటరి షెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డిటీడీఓ సౌజన్య, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రం, డిసి ఓ సురేందర్, ప్రిన్సిపాల్ హేమంత్ , వైస్ ప్రెసిపాల్ మధు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో పర్యటించనున్న ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ 2 సెప్టెంబర్, తరంగాలు**

ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 13వ తేదీన మణిపూర్‌లో పర్యటించే అవకాశాలు ఉన్నాయి. తొలుత ఆయన మిజోరంలో పర్యటిస్తారని ఐజ్వాల్‌లోని అధికారులు వెల్లడించారు. బైరాబి–సైరంగ్ రైల్వే లైన్‌ను ప్రారంభించేందుకు ఆయన మిజోరం వెళ్తారు. 2023 మే నెలలో రెండు వర్గాల మధ్య మణిపూర్‌లో ఘర్షణ తలెత్తిన విషయం తెలిసిందే. విధ్వంసకరంగా మారిన ఆ ఘర్షణ నేపథ్యంలో ప్రధాని మోదీపై తీవ్ర విమర్శలు వచ్చాయి. మణిపూర్‌కు ఎందుకు వెళ్లడం లేదని విపక్షాలు ప్రశ్నించాయి. అయితే తాజా సమాచారం ప్రకారం .. మజోరం, మణిపూర్ రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటించే అవకాశాలు ఉన్నట్లు ఐజ్వాల్ అధికారుల ద్వారా తెలుస్తోంది. కానీ ప్రధాని మోదీ పర్యటనకు చెందిన తుది షెడ్యూల్ ఇంకా రిలీజ్ కాలేదన్నారు. ఇంఫాల్‌లో ఉన్న అధికారులు మాత్రం మోదీ టూరు గురించి ఎటువంటి కన్ఫర్మేషన్ ఇవ్వలేదు. మిజోరం చీఫ్ సెక్రటరీ ఖిల్లి రామ్ మీనా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ రాక కోసం భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. సెక్యూర్టీ, ట్రాఫిక్ మేనేజ్మెంట్, రిసెప్షన్, స్ట్రీట్ డెకరేషన్ లాంటి అంశాలపై చర్చించారు. ఐజ్వాల్ సమీపంలోని లామౌల్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నది.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న యాక్ట్ ఈస్ట్ పాలసీలో భాగంగా 51.38 కిలోమీటర్ల పొడువైన రైల్వే లైన్‌ను నిర్మించారు. ఈశాన్య రాష్ట్రాల్లో కనెక్టివిటీ పెంచేందుకు ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. అస్సాంలోని సిల్చార్ పట్టణం నుంచి కొత్త రైల్వే లైన్‌కు ఐజ్వాల్‌తో లింక్ అవుతుంది.

# రైల్వే ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

## ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.కోటి ప్రమాద బీమా



**న్యూఢిల్లీ 2 సెప్టెంబర్, తరంగాలు**

రైల్వే ఉద్యోగులకు భారతీయ రైల్వేస్ శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు, వారి కుటుంబాలకు భారీ మొత్తంలో బీమా రక్షణ కల్పించింది. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విషయాన్ని రైల్వే మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రకటించింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమక్షంలో దీనికి సంబంధించిన ఒప్పందం కుదిరినట్లు తెలిపింది.రైల్వే మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఎస్‌బీఐలో శాలరీ అకౌంట్ ఉన్న ఉద్యోగులు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.కోటి ప్రమాద బీమా కవరేజీని పొందనున్నారు. అంతేకాదు ఎస్‌బీఐ శాలరీ ఖాతాలు కలిగిన రైల్వే ఉద్యోగులు రూ. 10 లక్షల సహజ మరణ బీమాకు కూడా అర్హులే. ఎటువంటి ప్రీమియం చెల్లింపులు లేదా వైద్య పరీక్షలు లేకుండా ఈ బీమా రైల్వే ఉద్యోగులకు వర్తిస్తుందని రైల్వే మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. రైల్వేలో దాదాపు ఏడు లక్షల మంది ఉద్యోగులకు జీతాలు ఎస్‌బీఐ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. వారందరికీ ఈ బీమా ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. ఈ అవగాహన ఒప్పందం రూ.కోటి ప్రమాద బీమా కవర్‌తోపాటు పలు బీమా రక్షణలను కూడా అందిస్తుంది. వీటిలో రూ.1.60 కోట్ల విమాన ప్రమాద మరణ కవరేజీ మొదలైనవి ఉన్నాయి. భారతీయ రైల్వేలకు వెన్నెముకగా ఉన్న శ్రామిక శక్తికి మద్దతు ఇచ్చేందుకే ఈ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# వరద బాధితురాలి ఆవేదన విని కంటతడి పెట్టిన పంజాబ్ సీఎం..



**న్యూఢిల్లీ 2 సెప్టెంబర్, తరంగాలు**

పంజాబ్ సీఎం భగవంత్ మాన్ భావోద్వేగానికి లోనయ్యారు. మంగళవారం పంజాబ్ రాష్ట్రం ఫిరోజ్‌పూర్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను భగవంత్ మాన్ సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో వరదలవల్ల ప్రభావితమైన బాధితులను పరామర్శించారు. వారి బాధలను ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా ఓ బాధితురాలు వెలిబుచ్చిన ఆవేదన విని ఆయన దుఃఖాన్ని ఆపుకోలేకపోయారు. ఒక్కసారిగా ఏడ్చేశారు. అందరికీ అండగా ఉంటానని, ఎవరూ ఆందోళన చెందవద్దని ఏడుస్తూనే ఆమెకు ధైర్యం చెప్పారు.అనంతరం భగవంత్ మాన్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో ఎప్పుడూ సంక్షోభంలో ఉన్నా ఆ సంక్షోభం నుంచి బయటపడేవరకు పంజాబ్ అండగా ఉందని, ఇప్పుడు పంజాబ్ సంక్షోభంలో ఉన్నదని, యావత్ భారతదేశం పంజాబ్‌కు అండగా నిలుస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తనతో ఫోన్‌లో మాట్లాడారని, రాష్ట్రంలో వరద పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారని ఆయన చెప్పారు.రాష్ట్రంలో వరదల బీభత్సం ఇంకా ఆగలేదని భగవంత్ మాన్ తెలిపారు. ఇంకా పలు ప్రాంతాలను వరదలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని అన్నారు. పంజాబ్‌ను 1888లో భారీ వరదలు ముంచెత్తాయని, ప్రస్తుతం వరద పరిస్థితి అంతకంటే దారుణంగా ఉన్నదని చెప్పారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 02,తరంగాలు**

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వర్ధన్నపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం వర్ధన్నపేటలో గల కోణారెడ్డి చెరువును పరిశీలించి ఆ తరువాత పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను





పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వేస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ,వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య , సిఐ శ్రీనివాస్ రావు, తహసిల్దార్ విజయసాగర్,ఎస్.ఐలు సాయిబాబు,మేరుగు రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి





## ఆరోగ్య మహిళా క్లినిక్ ను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**వరంగల్ ప్రతినిధి, 2 సెప్టెంబర్, తరంగాలు**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్వతగిరి లో పర్యటించి ఆరోగ్య మహిళా క్లినిక్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పరిశీలించారు. ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా మహిళలకు అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు.రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశ డే రివ్యూ కార్యక్రమానికి అధ్యక్షత వహించి వర్షాకాలంలో సాధారణంగా వచ్చే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ చికెన్ గునియా, మెదడువాపు,తీవ్రమైన నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, హెపటైటిస్, టైఫాడ్ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశము ఎక్కువగా ఉంటుంది. కావున ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని కోరారు. ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగించి దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలని,వేడివేడి ఆహార పదార్థాలు మాత్రమే భుజించాలని అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యాధికారులు తమ పరిధిలో మెడికల్ క్యాంపులో నిర్వహించాలని, ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ నివాసంలోనే ఉండాలని,సమయపాలన పాటించి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎవరైనా అతిక్రమించినట్లయితే వారి పైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రాజ్, సీసీ నాగరాజు సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాఖండ్‌కు రెడ్ అలర్ట్..

## 10 జిల్లాల్లో పాఠశాలలు మూసివేత



**న్యూఢిల్లీ 2 సెప్టెంబర్, తరంగాలు**

ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు వాగులు, వంకలు, నదులు ప్రమాదకరస్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము కశ్మీర్ రాష్ట్రాల్లో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ రాష్ట్రానికి భారత వాతావరణ శాఖ అలర్ట్ ఇచ్చింది. ఐఎండీ అలర్ట్‌తో అధికారులు అప్రమత్తమయ్యారు. అనేక జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు.ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు రాష్ట్రానికి రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఐఎండీ హెచ్చరికలతో అప్రమత్తమైన అధికారులు ముందు జాగ్రత్త చర్యగా పలు జిల్లాల్లోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. క్లౌడ్‌బరస్ట్‌లు, ఆకస్మిక వరదల దృష్ట్యా పౌరి గర్వాల్, ఉత్తరకాశీ, చమోలి, రుద్రప్రయాగ్, నైనిటాల్, ఉధమ్‌సింగ్ నగర్, అల్మోరా, చంపావత్, పిథోరగఢ్, బాగేశ్వర్ జిల్లాల్లోని 12వ తరగతి వరకు ఉన్న అన్ని పాఠశాలలకు మంగళవారం సెలవు ప్రకటించారు. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. అనేక చోట్ల రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. కొండచరియలు విరిగిపడటంతో అనేక రోడ్లు బ్లాక్ అయ్యాయి. కాంచన్ గంగా, భనేర్పాని, కామెడ, ధానా ధరాలి ప్రాంతంలోని అనేక మార్గాలను మూసివేసినట్లు చమోలి పోలీసులు తెలిపారు. మరోవైపు పరిస్థితి ప్రమాదకరంగానే ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.



# అయ్యబాబోయ్ శ్రీలీల ఏంటీ అలా మారిపోయింది..

## గుర్తు పట్టడం కష్టమే!

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల ఈ మధ్య వరస ఫొటో షూట్స్‌తో కుర్రకారు మదిని దోచేస్తుంది. ఈ చిన్నది ఎ ప్పుడూ సోషల్ మీడయాలో యాక్టివ్ గా ఉంటూ తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ కట్టిపడేస్తుంది. తాజాగా బ్లాక్ చీరలో తన అంద చందాలతో అందరినీ కట్టిపడేసింది ఈ బ్యూటీ.కన్నడ బ్యూటీ శ్రీలల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు పెళ్లి సందడి సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీలో ఈ అమ్మడు అందం, డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. మూవీ రిజల్ట్ ఎలా ఉన్నా , ఈ బ్యూటికి మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చిందనడంలో సందేహం లేదు.దీంతో ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ రావడంతో వచ్చిన ప్రతి ఛాన్స్ అందుకుంటూ ఏకంగా ఒక సంవత్సరంలోనే తొమ్మిది సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి రికార్డ్ క్రియేట్ చేసింది. కానీ ఈ మూవీ అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. ఎందుకంటే? ఈ అమ్మడు చేసిన సినిమాలు చాలా వరకు డిజాస్టర్‌గా మిగిలిపోయాయి. దీంతో తర్వాత అవకాశాలు రావడం తగ్గాయి.కానీ పుష్ప2లో కిసక్కీ .. అంటూ ఐటమ్ సాంగ్‌తో మరో సారి క్రేజ్ తెచ్చుకుంది. దీని తర్వాత శ్రీలీల వరసగా సినిమాలు, స్పెషల్ సాంగ్స్ చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది.ఇక ఏ కాస్త సమయం దొరికినా సరే ఫొటో షూట్స్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది.తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ చీరలో డిఫరెంట్ లుక్‌లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందాన్ని చూస్తే ఎవ్వరైనా ఫిదా అయిపోవాల్సిందే. చాలా అందంగా ఉంది. కానీ ఈ ఫొటోలు చూసిన ఈ బ్యూటీ అభిమానులు శ్రీలీల ఏంటీ ఇలా మారిపోయింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# గంజాయి స్మగ్లింగ్ ఆధారంగా ఘాటి

## పుష్పతో పోలుస్తూ నెట్టింట కామెంట్స్




బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్‌ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్ట్‌లు వెలువెడుతున్నాయి.ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి శీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు-చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి.. రెండింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకాశం ఇవ్వడం గౌరవంగా ఉంది. 2023లో నాకు 'ఘాటి' గురించి చెప్పారు. ఆసక్తిగా అనిపించింది. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇదీ ఒకటవుతుందని తెలిపారు. 'పుష్ప', 'ఘాటి'లపై దర్శకుడు క్రిష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నేను ఏ సినిమా తీసినా సొసైటీ-పై నిబద్ధతతోనే తీస్తాను. 'పుష్ప' సినిమా ఒక వ్యక్తి స్వాగ్‌ను చూపుతూ తీసిన చిత్రం. అల్లు అర్జున్ అందులో అద్భుతంగా నటించారు. సుకుమార్ దాన్ని గొప్పగా చిత్రీకరించారు. వైల్డ్‌ఫైర్ అనే దాన్ని ప్రపంచానికి చూపించారు. అది ఒకతరహా.. 'ఘాటి' మరో రకమైన చిత్రం. ప్రస్తుతం సమాజంలో గంజాయి వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. ఈ గంజాయి స్మగ్లింగ్ వెనక చాలా జరుగుతుంది. దీనికి ఎంతోమంది బలైపోతున్నారు. ఈ అంశంపై నేను దీన్ని రూపొందించానని తెలిపారు.

# మార్పు మన ఇంటినుంచే మొదలు కావాలి


## నటి కృతి సనన్ వెల్లడి

హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ రాయబారిగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు హీరోయిన్‌లకు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం -టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు- తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందఅని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.





# పవన్ కళ్యాణ్ బర్త్‌డే స్పెషల్.. 'ఓజీ' నుంచి స్పెషల్ గ్లింప్స్ రిలీజ్




డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బర్త్‌డే సందర్భంగా ఆయన అభిమానులకు తీపికబురు అందింది. పవన్ నటిస్తున్న తాజా చిత్రం ఓజీ నుంచి బర్త్‌డే గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. "డియర్ ఓజీ.. నిన్ను కలవాలని.. నీతో మాట్లాడాలని.. నిన్ను చంపాలని ఎదురుచూస్తున్న నీ ఓమి".. అంటూ ఇమ్రాన్ హష్మి ఓజీ బర్త్‌డే విషెస్ చెప్పినట్లు గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమాకు రన్ రాజా రన్, సాహో చిత్రాలతో స్టార్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తున్నాడు. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# మట్టి కుస్తీ'కి సీక్వెల్‌ను ప్రకటించిన విష్ణు విశాల్




తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'గట్ట కుస్తీ' (తెలుగులో మట్టి కుస్తీ) స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు మేకర్స్. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి 'గట్ట కుస్తీ 2' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది.'గట్ట కుస్తీ' సినిమాకు దర్శకత్వం వహించిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతుండగా.. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మీ ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ 'విష్ణు విశాల్ స్టూడియోస్'తో పాటు 'వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్'తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com